క్లుప్తంగా

నేడు గడప గడపకూ మన ప్రభుత్వం

మడకశిరరూరల్: మండల పరిధిలోని కదిరేపల్లి గ్రామ సచివాలయం పరిధిలోని కదిరేపల్లిలో మంగళవారం ఎమ్మెల్యే తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఉదయం 9 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ కవిత తెలిపారు.
గోరంట్ల: గోరంట్ల మేజర్ పంచాయతీ పరిధిలోని 4వ వార్డులో ఎమ్మెల్యే శంకరనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, టౌన్ కన్వీనర్ ధనుంజయరెడ్డి పేర్కొన్నారు.

8న వాలీబాల్ టోర్నమెంట్

పరిగి: మండలంలోని సేవామందిరంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను ఈనెల 8న ప్రారంభిస్తున్నట్లు వాలీబాల్ మండల అసోసియేషన్ కార్యదర్శి కార్తీక్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈనెల 5 లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. వివరాలకు 8885158042 సంప్రదించాలన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శులతో సమీక్షిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ

హిందూపురం టౌన్: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లక్ష్యమని, ఆ మేరకు సచివాలయ కార్యదర్శులు, వలంటీర్లు కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ కార్యాలయంలో పట్టణంలోని 38 వార్డుల్లో ఇటీవల పింఛన్ల పంపిణీ నోటీసులకు అందిన ఫిర్యాదుల మేరకు సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జబీవుల్లా, ఆర్‌ఓ రంగారావు, సిబ్బంది షాకీర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

హైవేపై కారు ప్రమాదం

చిలమత్తూరు: మండలంలోని 44 వ నంబరు జాతీయ రహదారి రక్షా అకాడమీ సమీపంలో కారు ప్రమాదానికి గురైంది. సోమవారం రాత్రి అనంతపురం వైపు నుంచి బెంగళూరు వైపునకు వెళ్తున్న కర్ణాటకకు చెందిన కారు సైడ్ పిల్లర్‌ను బలంగా ఢీకొనడంతో కారు నుజ్జు నుజ్జు అయింది. అయితే కారులో ప్రయాణిస్తున్న ఓ కుటుంబం సురక్షితంగా బయటపడింది.

50 మందికి అవార్డులు

పెనుకొండ: పట్టణంలోని బాబయ్యస్వామి ఉరుసు ఉత్సవాల సందర్భంగా 50 మందికి నేషనల్ ఇంటిగ్రేషన్ అవార్డులను అందజేయనున్నట్లు దర్గా పీఠాధిపతి తాజ్‌బాబా పేర్కొన్నారు. మత సామరస్యం, జాతి సమైక్యత కోసం పాటుపడిన వారికి ఈ పురస్కారాలను అందజేస్తామన్నారు. ఈ నెల 4 బుధవారం సాయంత్రం 7 గంటలకు సందల్ మహల్ వద్ద అవార్డులందిస్తామని పేర్కొన్నారు.

కల్తీ ఆయిల్ వినియోగిస్తే చర్యలు

పెనుకొండ: కల్తీ ఆయిల్ వినియోగిస్తే చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ ఇన్‌స్పెక్టర్ తస్లీమ్ పేర్కొన్నారు. పట్టణంలోని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, హోటళ్లను ఆమె సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు ఇచ్చారు.



గుడిబండ: పూజలందుకున్న లక్ష్మీ వెంకటేశ్వరస్వామి



పావగడ: కృష్ణాపురం లక్ష్మీ వేంకటేశ్వర స్వామికి పూజలు చేస్తున్న అర్చకులు



పావగడ: నిడుగల్‌దుర్గంలో అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి



చిలమత్తూరు: అలంకరణలో కనుమ లక్ష్మీనారసింహస్వామి



మడకశిరరూరల్: భక్తరహళ్లిలో ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి

వైభవంగా ముక్కోటి ఏకాదశి



రొద్దం: వేంకటేశ్వరస్వామి ఆలయంలో హారతి తీసుకుంటున్న ఎమ్మెల్యే శంకరనారాయణ



మడకశిరరూరల్: తడకలపల్లిలో వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

- వైష్ణవ ఆలయాల్లో ఉత్తర ద్వారం ద్వారా దర్శనాలు
- పులకించిన భక్తజనం

సాక్షి బృందం: హిందూపురం, మడకశిర, పెనుకొండ నియోజకవర్గాల్లో ముక్కోటి ఏకాదశిని అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ముఖ్యంగా వైష్ణవ ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. సోమవారం తెల్లవారుజామున 4 గంటల నుంచే స్వామివార్ల దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. ఉత్తర ద్వారం ద్వారా ఆయా ఆలయాల్లో స్వాములను దర్శించి పులకించిపోయారు. ప్రత్యేక అలంకరణల్లో ఆలయాలు ముస్తాబు కాగా విశేష అలంకరణలతో స్వామివార్లు కనువిందు చేశారు. రోజంతా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

- పెనుకొండలోని వెంకటేశ్వరస్వామి, పురాతన ఐముక్తేశ్వరాలయాల్లో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ సతీసమేతంగా స్వామివార్లను దర్శించుకున్నారు. అలాగే రొద్దం, సోమందేపల్లి ఆలయాల్లో జరిగిన పూజల్లో పాల్గొన్నారు.
- మడకశిర మండల పరిధిలోని తడకలపల్లిలో బైలు తిమ్మప్పస్వామి ఆలయంలో ఉత్తర ద్వారం ద్వారా ఎమ్మెల్యే తిప్పేస్వామి స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.
- హిందూపురం పట్టణంలోని లక్ష్మీపురంలో వెలసిన వెంకటేశ్వరస్వామి ఆలయంలో నిత్య అన్నదానం కోసం వైఎస్సార్‌సీపీ మాజీ సమన్వయ కర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి రూ.25 వేలను కమిటీ సభ్యులకు విరాళంగా అందజేశారు.



పరిగి: ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి



అమరాపురం: పూజలందుకుంటున్న లక్ష్మీ వేంకటేశ్వరస్వామి



లేపాక్షి: ప్రత్యేక అలంకరణలో రఘునాథస్వామి



పెనుకొండరూరల్: గుట్టూరు కనుమ వెంకటేశ్వరస్వామి



రొళ్ల : కొత్తపాళ్యంలో అలంకరణలో వేంకటేశ్వరుడు



హిందూపురం: విష్ణుసహస్రనామ పారాయణం చేస్తున్న మహిళా భక్తులు



హిందూపురం: విశేషాలంకరణలో పేట వెంకటేశ్వరస్వామి



గోరంట్ల: లక్ష్మీనరసింహస్వామి ధ్వజస్తంభం వద్ద ...



మడకశిర: కోట లక్ష్మీవేంకటరమణస్వామి ఆలయంలో భక్తులు

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి కృషి



రొళ్ల : మాట్లాడుతున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

- ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర (అగళి): వైఎస్సార్‌సీపీ బలోపేతానికి సచివాలయ కన్వీనర్లు కృషి చేయాలని ఎమ్మెల్యే తిప్పేస్వామి సూచించారు. సోమవారం ఆర్జీపల్లిలో ఏర్పాటు చేసిన అగళి మండల సచివాలయ కన్వీనర్లు, వలంటీర్ల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి వచ్చేలా అందరూ కృషి చేయాలన్నారు. సచివాలయ కన్వీనర్లు నిరంతరం ప్రజల్లో ఉండి సేవలందించాలన్నారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలన్నారు. సమావేశంలో మండల కన్వీనర్ మహేంద్ర, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రప్ప, నాయకులు శివన్న, నటరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.
రొళ్ల: మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ ప్యాలెస్ కళ్యాణ మంటపం ఆవరణలో సచివాలయాల కన్వీనర్లు, వలంటీర్లతో ఎమ్మెల్యే తిప్పేస్వామి సోమవారం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్తగా నియమితులైన సచివాలయాల కన్వీనర్లు స్థానిక నాయకులు, వలంటీర్లతో కలసి సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రత్నమ్మ, ఎంపీటీసీ సౌమ్య, సింగిల్ విండో చైర్మన్ మెతిరాంనాయక్, మడకశిర మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాస్, ఎస్సీ సెల్ కన్వీనర్ ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక విద్యతోనే భవిష్యత్



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ

పెనుకొండ రూరల్: సాంకేతిక విద్యతోనే భావితరాలకు భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే శంకరనారాయణ తెలిపారు. సోమవారం పెనుకొండ మండలంలోని మునిమడుగు ఎంపీయూపీఎస్ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అశ్వర్థనారాయణ, జెడ్పీటీసీ శ్రీరాములు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాసులు, వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ..
పెనుకొండ: పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే శంకరనారాయణ వైఎస్సార్‌సీపీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, కన్వీనర్‌లు, మాజీ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ..
పట్టణంలో సోమవారం ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఎంఈఓ గంగప్ప ఆవాఖ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రుద్రేష్, రామాంజినేయులు, రంగేష్‌కుమార్, రఘునాథరావు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనానికి భూమి పూజ..
పెనుకొండ రూరల్: పెనకొండ మండలంలోని గుట్టురులో మైనార్టీ కమ్యూనిటీ భవనానికి ఎమ్మెల్యే శంకర నారయణ సోమవారం భూమి పూజ చేశారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం రూ.10 లక్షల వ్యయంతో భవనాన్ని నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే శంకర నారాయణ తెలిపారు.

పేదల పక్షపాతి సీఎం జగన్

సోమందేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేదల పక్షపాతి అని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ పేర్కొన్నారు. సోమందేపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద జరిగిన వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆర్థికంగా బాగుండాలి, ఉన్నత స్థానంలో నిలవాలనే ఆలోచనతో సీఎం వైఎస్ జగన్ ఎన్ని ఆర్థిక సమస్యలు ఉన్న సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని కొనియాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ.2,750లకు పెంచారని వచ్చే ఏడాదికు రూ.3000 ఇవ్వడం జరుగుతుందన్నారు. పెన్షన్లు తొలగిస్తున్నారని కొంతమంది చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మొద్దని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, సర్పంచ్ గంగాదేవి, వైఎస్సార్ పీపీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటరత్నం, జెడ్పీటీసీ అశోక్, కోఆప్షన్ సభ్యుడు రఫీక్, సింగిల్ విండో చైర్మన్ కొల్లప్ప, ఈఓఆర్డీ నాగరాజు రావు, సర్పంచ్‌లు ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.
మడకశిరరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ పింఛన్ కానుకను రూ.2,750కు పెంచడంతో లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరిసిందని ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్నారు. సోమవారం తడకలపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారమే పింఛన్‌ను పెంచుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో రూ.3 వేలకు పెంచుతారని పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు లబ్ధిదారులు ఎవరైనా చనిపోతేనే వారి స్థానంలో అర్హులకు మంజూరు చేయకుండా పచ్చ చొక్కాల వారికే పింఛన్లను అందించి అర్హులకు అన్యాయం చేశారని విమర్శించారు. గ్రామాల్లో టీడీపీ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు ఎవరూ నమ్మవద్దన్నారు. అందరూ సీఎం జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కవిత, సింగల్‌విండో అధ్యక్షుడు రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు జయరాజ్, శ్రీరామరెడ్డి, రామాంజప్ప, రామాంజప్ప, రామాంజినేయులు ,వలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.
లేపాక్షి: మండల పరిధిలోని చోళసముద్రంలో గ్రామ సర్పంచ్ నందిని చేతులు మీదుగా సోమవారం ఉదయం పింఛన్లను పంపిణీ చేశారు. పింఛన్‌ను రూ.2,750కి పెంచడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.
పెనుకొండ: పట్టణంలోని జీవీసీ కాలనీ కమాన్‌వీధి ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ బోయ నరసింహ, నగర పంచాయతీ చైర్మన్ ఉమర్‌ఫారూక్‌ఖాన్, వైస్‌చైర్మన్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.
లేపాక్షి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పెంచిన వైఎస్సార్ పెన్షన్‌లను చోళసముద్రంలో గ్రామ సర్పంచ్ నందిని చేతులు మీదుగా సోమవారం ఉదయం పెన్షన్సర్లుకు పంపిణీ చేసారు. ఈసందర్బంగా సర్పంచ్ మాట్లాడతు గతంలో రూ.2500ల పెన్షన్‌ను రూ. 2750లకు పెంచి అవ్వతాతలకు, అక్కచెల్లమ్మలు, అన్నతములకు తోడుగా నిలిచారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్‌లను పెంచారని. దీంతో పెన్షన్‌దారులు ముఖ్యమంత్రికి ఎంతో రుణపడి ఉన్నారని గుర్తు చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి నాగేంద్రబాబుతో పాటు గ్రామ సచివాలయ సిబ్బంది, పెన్షన్‌దారులు పాల్గొన్నారు.



సోమందేపల్లి: నూతన పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ



మడకశిర: తడకలపల్లిలో పింఛన్‌దారులతో కలసి కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ రేపు
లేపాక్షి: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పెంచిన వైఎస్సార్ పింఛన్ కానుకను లబ్ధిదారులకు ఈనెల 4న 11 గంటలకు స్థానిక వెలుగు కార్యాలయంలో పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీఓ నరసింహానాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు.

వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించండి



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్: వైఎస్సార్‌సీపీ బలపరచిన రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బాలయేసు విద్యాసంస్థల అధినేత, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని వైస్ చైర్మన్ కార్యాలయంలో ఎన్నికల ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో వెన్నపూస రవీంద్రారెడ్డి సోదరుడు వెన్నపూస శివారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నిజాముద్దీన్, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

పరిగి: ఎంపీపీ సవిత మామ, వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి ప్రభాకర్ తండ్రి చిక్కిరప్ప గారి రామప్ప (79) సోమవారం మధ్యాహ్నం అనారోగ్యంతో చనిపోయారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ, ఆయన తమ్ముడు మాలగుండ్ల రవీంద్ర పైడేటికి వచ్చి రామప్ప భౌతికకాయం వద్ద పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. ఎంపీపీ సవిత, ఆమె భర్త ప్రభాకర్‌ను పరామర్శించారు. పరామర్శించిన వారిలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నరసింహామూర్తి తదితరులున్నారు.
పెనుకొండ రూరల్: పెనుకొండ మండలంలోని మునిమడుగుకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు కొండి ఆంజనేయులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ప్రస్తుతం ఆయన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శంకరనారాయణ సోమవారం ఆంజనేయులును పరామర్శించారు. జెడ్పీటీసీ సభ్యుడు శ్రీరాములు, ఎంపీపీ గీతా రామ్మోహన్‌రెడ్డి, వైశాలి జయశంకర్, పొగాకు రామచంద్ర, అశ్వర్థనారాయణ, కొండలరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ

లేపాక్షి: లేపాక్షిలో దాతల సహకారంతో నిర్మిస్తున్న అన్నదానం సత్రం పక్కన రూ.4 లక్షలతో చేపట్టనున్న మరుగుదొడ్లు నిర్మాణానికి సర్పంచ్ ఆదినారాయణ, వైస్ ఎంపీపీ అంజినరెడ్డి సోమవారం భూమి పూజ చేశారు.

చట్టం ముందు అందరూ సమానమే

పావగడ: చట్టం ముందు అందరూ సమానమేనని స్థానిక తాలూకా న్యాయ సేవా సమితి అధ్యక్షురాలు, సీనియర్ సివిల్ జడ్జి ఎంఎస్ హరిణి తెలిపారు. స్థానిక స్వామి వివేకానంద కళాశాల ఆవరణలో సోమవారం నిర్వహించిన మానవ హక్కుల పరిరక్షణ దినోత్సవంలో ఆమె మాట్లాడారు. న్యాయమూర్తి కుమారి విస్మిత, మానవ హక్కులు, అవినీతి వ్యతిరేక సంస్థ అధ్యక్షుడు ఇమ్రాన్ ఉల్లా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శేషానందన్ తదితరులు పాల్గొన్నారు. మానవ హక్కుల అంశంపై ఏర్పాటు చేసిన చర్చా పోటీల్లో విజేతలకు ప్రశంసా పత్రాలు అందించారు.

మామిడి మొక్కల తొలగింపుపై ఫిర్యాదు

రొద్దం: మండలంలోని కోగిరలో దళితవాడకు చెందిన అక్కంపల్లి నరసమ్మ, హనుమంతప్ప కుమారుడు అంజినప్ప తదితర రైతులు మామిడి మొక్కలు సాగు చేశారు. అయితే అదే కాలనీకి చెందిన బండారు ఆంజనేయులు, గంగమ్మ, గంగాధర్, అనిల్, మసాల నారాయణ, గురిసిద్ద తదితరులు తాము సాగుచేసిన మామిడి మొక్కలను తొలగించారని సోమవారం బాధిత రైతులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆటల పోటీలను విజయవంతం చేయండి

హిందూపురం టౌన్: అంధుల ఆరాధ్య దైవం లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని తలపెట్టిన అంధుల జిల్లా స్థాయి ఆటల పోటీలను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ పిలుపునిచ్చారు. సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించారు. మంగళవారం ఎంజీఎం క్రీడామైదానంలో క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు చైర్‌పర్సన్ పేర్కొన్నారు.

ఎంపీడీఓగా మళ్లీ సోనీబాయి బాధ్యతలు

మడకశిర: మడకశిర ఎంపీడీఓగా మళ్లీ సోనీబాయి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆమె మడకశిర ఎంపీడీఓగా పని చేస్తున్నప్పుడు డీఎల్‌డీఓగా పదోన్నతి వచ్చింది. అయితే తనకు పదోన్నతి వద్దని సంబంధిత ఉన్నతాధికారులకు ఆమె లేఖ రాసింది. ఈ నేపథ్యంలో మళ్లీ ఎంపీడీఓగా పనిచేయడానికి ప్రభుత్వం అను మతించడంతో ఆమె మడకశిర ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు.

రోడ్డు మరమ్మతు చేయండి

లేపాక్షి: భారీ వర్షాలకు మండలంలోని మానేపల్లి వద్ద తెగిపోయిన ఆర్‌అండ్‌బీ రోడ్డుకు మరమ్మతు చేయాలని వైఎస్సార్‌సీపీ కన్వీనర్ రామాంజనేయులతో పాటు కాంగ్రెస్ నాయకులు సోమవారం తహసీల్దార్ బాబుకు వినతి పత్రం అందజేశారు.

సబ్‌స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన

రొద్దం: మండలానికి మరో విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరైనట్లు ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాసులు చెప్పారు. దీంతో రెవెన్యూ, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి పెద్దగువ్వలపల్లి గ్రామ సమీపాన సబ్‌స్టేషన్ నిర్మానానికి స్థలం పరిశీలించారు.

నూతన బస్సు సర్వీసు ప్రారంభం

మడకశిర: మడకశిర ఆర్టీసీ బస్టాండ్‌లో సోమవారం మడకశిర–హిందూపురం మధ్య నూతన బస్సు సర్వీసును ఎమ్మెల్యే తిప్పేస్వామి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, డీఎం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

గోరంట్ల: మండల పరిధిలోని వానవోలు, కేజీబీవీ, ఉర్దూ ఉన్నత పాఠశాలల్లో సోమవారం ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు పాలేజ యరాంనాయక్, గోరంట్ల మారెట్క్ యార్డు వైస్ చైర్మన్ నూర్‌మహమ్మద్, జిల్లా పరిషత్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు బాషా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎంతో భరోసా ఇస్తున్నారని కొనియాడారు.